# The first PG courses in Pre- and Para-clinical subjects started in AIIMS Bibinagar from Jan 2022

## బీబీనగర్ ఎయిమ్స్‌లో పోస్ట్ గ్రాడ్యూయేట్ కోర్సుల(ఎండి) కోర్సులు ప్రారంభం : డైరెక్టర్ వికాస్ బాటియా

బీబీనగర్, ఫిబ్రవరి 7
ప్రభాతవార్త



బీబీనగర్‌లోని ఏయిమ్స్ ఇనిస్ట్యూట్‌లో 19 డిపార్ట్‌మెంట్లు పనిచేస్తున్నాయని ఎయిమ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వికాస్ బాటియా అన్నారు. ఎయిమ్స్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీబీనగర్‌లో 2019లో ప్రారంభించిన ఎయిమ్స్‌లో ఇప్పటి వరకు 89 మంది ఫ్యాకల్టీ సభ్యులు, 38 మంది సీనియర్ రెసిడెంట్లు, 34 మంది జూనియర్ రెసిడెంట్లు వివిధ విభాగాల్లో ఉన్నారన్నారు. వర్క్ ఫోర్స్‌లో 119 మంది నర్సింగ్ అధికారులు, అనేక మంది సహాయక ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు ఉన్నారన్నారు. 19 విభాగాల్లో ప్రిలినికల్, పారాక్లినికల్, క్లీనికల్ డిపార్ట్‌మెంట్లు ఉన్నాయన్నారు. రెడియో డయాగ్నోసిస్, అనస్టీషియాతో సహాయ అన్ని క్లీనికల్ బ్రాండ్‌లలో ఇనిస్ట్యూట్ ఓపిడి, ఐపిడి సేవలను కూడా అందిస్తుందన్నారు. ప్రస్తుతం మూడో బ్యాచ్ మెడికల్ అండర్ గ్రాడ్యూయేట్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయన్నారు.

నల్గొండ వార్త
Tue, 08 February 2022
https://epaper.vaartha.com/c/66106632

# బీబీనగర్ ఎయిమ్స్‌లో పీజీ కోర్సులు ప్రారంభం

**బీబీనగర్, న్యూస్‌టుడే:** బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో పీజీ కోర్సులు ప్రారంభమైనట్లు ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రి సమావేశ మందిరంలో పీజీ కోర్సులు చేరిన వైద్య విద్యార్థులతో సోమవారం సమావేశమై మాట్లాడారు. ముందుగా చెప్పినట్లుగా జనవరిలో ఎయిమ్స్ ఆస్పత్రిలో పీజీ కోర్సులు ప్రారంభమయ్యాయని ఐఎన్‌సీ సెట్ ద్వారా 9 మంది పీజీ కోర్సులో చేరారని తెలిపారు. సదరు విద్యార్థులు అనాటమీ, బయోకెమిస్ట్రీ, కమ్యూనిటీ అండ్ ఫ్యామిలీ మెడిసిన్, ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టెక్నాలజీ, మైక్రో బయాలజీ, పాథాలజీ, ఫార్మాకాలజీ, ఫిజియాలజీ విభాగాల్లో పీజీ చేయనున్నట్లు తెలిపారు. రాబోయే జులైలో ఎయిమ్స్ దిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించే ఐఎన్‌సీ పీజీ సెట్ ద్వారా మరో 12 మందికి పీజీ చేసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. పీజీ కోర్సుల ప్రారంభం దృష్ట్యా ఇటీవల కేంద్ర వైద్యారోగ్యశాఖ ఆదేశాల మేరకు 34 మంది వైద్య విద్య అధ్యాపకుల నియామకం పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా పీజీ కోర్సులో చేరిన వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ ఆస్పత్రి డీన్ రాహుల్ నారంగ్, పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డిప్యూటీ డైరెక్టర్ అనంతరావు, డాక్టర్ గోవింద్‌సాహు పాల్గొన్నారు.



ఎయిమ్స్ అధ్యాపకులతో విద్యార్థులు

# ఎయిమ్స్ బలోపేతానికి కృషి

- డైరెక్టర్ వికాస్ భాటియా

**బీబీనగర్ :** ఎయిమ్స్ వైద్య కళాశాలలో బోధన, ప్రయోగశాల సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఎయిమ్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను పెంచిన సందర్భంగా సోమవారం వైద్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 89మంది సీనియర్ ఫ్యాకల్టీలు, 38మంది సీనియర్ సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరితో 34మంది జూనియర్ రెసిడెంట్‌లు, 119 మంది నర్సింగ్ అధికారులు, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు పని చేస్తున్నట్లు వెల్లడించారు. ఇనిస్టిట్యూట్ 19 విభాగాలు ఉన్నాయని, ప్రస్తుతం మెడికల్ అండర్ గ్రాడ్యుయేట్ల మూడవ బ్యాచ్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు చెప్పారు. ఎంబీబీఎస్ సీట్లను 100కు పెంచినట్లు తెలిపారు. క్లినికల్ డిపార్ట్‌మెంట్‌ల కోసం ఎండీ, ఎంఎస్ కోర్సులను జూలై 2022 సెషన్‌కు ప్రతిపాదించి షెడ్యూల్ ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న వైద్యులు

సాక్షి Tue, 08 February 2022
https://epaper.sakshi.com/c/66115332

epaper.eenadu.net

> తెలంగాణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు బీబీనగర్ ఎయిమ్స్ సిద్ధమవుతోంది. 2023 సంవత్సరం ముగిసే నాటికి పూర్తి స్థాయి సేవలందించడమే లక్ష్యంగా పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం 100 పడకలతో సాధారణ (జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, ఆప్తమాలజీ, గైనకాలజీ, ఫ్యామిలీ మెడిసిన్, ఈఎన్‌టీ, జనరల్ సర్జరీ), 30 పడకలతో ఐసీయూ సేవలు కొనసాగుతున్నాయి. -బీబీనగర్, న్యూస్‌టుడే

# పూర్తిస్థాయి సేవల దిశగా ఎయిమ్స్





బీబీనగర్ ఎయిమ్స్‌లో సిద్ధమైన ఆపరేషన్ థియేటర్

ఎయిమ్స్‌లో జులై 2, 2020న ఓపీ ప్రారంభమైన సమయంలో కొవిడ్ దృష్ట్యా చికిత్స చేయించుకునేందుకు రోగులు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో డైరెక్టర్ వికాస్ భాటియా ఆధ్వర్యంలో వైద్యులు ఓపీపై ప్రత్యేక దృష్టిసారించడంతో రోగుల తాకిడి పెరిగింది. ప్రస్తుతం రోజుకు 400 - 500 వరకు రోగులు చికిత్స చేయించుకుంటున్నారు. 2021 జులై 14న ఇన్‌పేషెంట్ సేవలు ప్రారంభించారు. ప్రస్తుతం రెండు ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయి. మరో రెండింటి పనులు జరుగుతున్నాయి. 30 పడకల ఐసీయూను అందుబాటులో ఉండగా మరో 20 పడకలు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించారు. 100 పడకలకు ఆక్సిజన్ సౌకర్యం కల్పించారు. కేంద్ర ప్రభుత్వం రూ. 1028 కోట్లు మంజూరు చేయగా వాటిలో నిర్మాణ పనులకు రూ. 800 కోట్లు, వైద్య పరికరాల కొనుగోలుకు రూ. 180 కోట్లు, మిగతా రూ. 45 కోట్లు ఆసుపత్రి అభివృద్ధి పనులకు కేటాయించారు.

## ముమ్మరంగా నియామకాలు

ఎయిమ్స్‌లో 138 మంది అధ్యాపకులు, 190 మంది నర్సింగ్ స్టాఫ్, 50 మంది సీనియర్ రెసిడెంట్స్, 50 మంది జూనియర్ రెసిడెంట్స్ నియామకాలకు అనుమతి లభించగా దశల వారీగా ఇప్పటివరకు 90 మంది వైద్యులు, 128 మంది నర్సులు విధుల్లో చేరారు. 44 మంది సీనియర్ రెసిడెంట్స్, 42 మంది జూనియర్ రెసిడెంట్స్ నియామక ప్రక్రియ పూర్తయింది. మిగతా పోస్టుల భర్తీకి సంబంధించి త్వరగా పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆయుష్ నుంచి 6 పిల్లల వైద్య నిపుణుల నియామకపు ప్రక్రియ పూర్తయితే చిన్న పిల్లలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ నెల 7న 9 మందితో పీజీ కోర్సు ప్రారంభమైంది. ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నందున ఇక్కడ అందుబాటులో ఉన్న గైనిక్, పిడియాట్రిక్ వైద్యులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి పంపి సేవలు అందిస్తున్నాం. వైద్య విద్యార్థులకు కూడా అక్కడ శిక్షణ ఇస్తున్నారు. ఎయిమ్స్ దత్తత తీసుకున్న బొమ్మలరామారం పీహెచ్‌సీలో నెలకు రెండుసార్లు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేస్తున్నారు.



ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

## ప్రారంభమైన రెండేళ్లలోనే పీజీ కోర్సు

**- డాక్టర్ వికాస్ భాటియా, ఎయిమ్స్ డైరెక్టర్, బీబీనగర్**

ఎయిమ్స్‌లో ఓపీ సేవలు ప్రారంభించిన రెండేళ్లలోపు పీజీ కోర్సులు అందుబాటులోకి తెచ్చిన ఘనత బీబీనగర్ ఎయిమ్స్‌కు దక్కింది. 2023 నవంబర్ నాటికి అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు పనులు ముమ్మరం చేస్తున్నాం. జిల్లాలోని బొమ్మలరామారంలో 10 ఎకరాల్లో రూరల్ హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసి సేవలందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఈ ఏడాది జులైలోపు 19 విభాగాలను పూర్తిచేసి ఎంఎస్, ఎండీ కోర్సులు అందుబాటులోకి తెస్తాం. 2023లో నర్సింగ్, పారామెడికల్ కోర్సులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించాం.



eenadu epaper

(c) eenadu

Date : 11/02/2022 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01